దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రపై సినిమా

అభివాదం చేస్తున్న దొడ్డి కొమురయ్య సహా నిర్మాతలు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 15 : దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమాను నిర్మిస్తున్నామని ఆయన పోరాట పటిమను ప్రపంచానికి తెలపడమే లక్ష్యంగా పని చేస్తున్నామని సినీ దర్శకుడు సేనాపతి తెలిపారు. స్థానిక ఎంవీఎన్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మా ణ కమిటీ చైర్మన్ డాక్టర్ పూర రామ్మూర్తియాదవ్ మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం తెలంగాణ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం తన ప్రాణాలర్పించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రాన్ని అ న్ని కుల సంఘాల సహకారంతో నిర్మాణం చేస్తున్నామన్నారు. అనంతరం దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణానికి సూర్యాపేట జిల్లా నుంచి సహ నిర్మాతలుగా డాక్టర్ రామ్మూర్తియాదవ్, సినిమా కన్వీనర్ భూపతి నారాయణ వసంత సత్యనారాయపిళ్లై, చలమల్ల నరసింహ, తలమల్ల హసేన్, కోనమల్లయ్య, బెల్లంకొరాములు, అప్పం శ్రీనివాసరావు, పోలెపల్లి శ్రీనివాస్, ఎం.వీరేంద్ర వర్మ, మీసాల వెంకటరమణ, బుడిగం నరేశ్ కుమార్, ప్రభా కర్‌రావు, కృష్ణవేణి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీలో కో-చైర్మన్‌గా చలమల్ల నర్సింహ, జిల్లా కోకన్వీనర్‌గా బెల్లంకొండ శ్రీరాములు, సినిమా నిర్మాణ కమిటీ చైర్మన్‌గా షేక్ అబ్దుల్ రహమాన్, ఖమ్మం జిల్లా సహ నిర్మాత భూక్య కృష్ణనాయక్, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుల గణనపై మాట మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15: తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే కుల గణన చేపడతామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాట మారుస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలో లేనప్పుడు ఒకలాగా, అందలమెక్కాక మరోలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కుల గణన చేసిన తర్వాతే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఓటు గణన చేస్తామనడం సరికాదన్నారు. రాజ్యాధికారం దిశగా బీసీలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్, ఉపాధ్యక్షుడు విజయ్, సంఘం నాయకులు వేములనర్సింహ, ముద్దం నర్సింహ, చెన్నారపు సత్తయ్య పాల్గొన్నారు.

తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా పుల్లయ్య

తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య జిల్లా కార్యవర్గం

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 15 : తెలంగాణ నాటక సమాజ సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య కృషి చేసున్నదని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులి కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం స్థానిక కిరాణ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం జిల్లా గౌరవాధ్యక్షులుగా కలకుట్ల జగన్నాథ రెడ్డి, తాడూరి లింగయ్య, గౌరవ సలహాదారులుగా పుల్లాభట్ల శ్రీధర్‌శర్మ, శక్యం రామలింగమ్మ, కొత్తా భద్రయాచారి, అధ్యక్షుడిగా గిలకత్తుల పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా సామల మల్లారెడ్డి, పోశం ఏడుకొండలు, రామినేని రాం బాబు, బాషపల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా గుండు వెంకటేశ్వర్లు తదితరులను ఎన్నుకున్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం చైర్మన్ శ్రీనివాస్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఫోరం నాయకులు

రామగిరి, సెప్టెంబర్ 15: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమకారుల చైతన్య యాత్ర ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకుంది. యాత్ర బృందానికి జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి గడియారం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫోరం చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ నెల 27న హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సన్మానోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షుడు కుక్కముడి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్, కార్యదర్శి అద్దంకి రవీందర్, నాయకులు పోతు జ్యోతిరెడ్డి, పటోళ్ల సురేందర్‌రెడ్డి, శ్యామల, ముస్తఫా, నాగభూషణం పాల్గొన్నారు.

సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

రామగిరి, సెప్టెంబర్ 15 : భూమి, భుక్తి, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తున్నదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. నల్లగొండలోని పెద్దబండలో ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ, ప్రజా నాట్యమండలి శౌర్య యాత్ర బృందం కళాకారుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం లాంటి వారెందరో దొరలు, జమిందారులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని గుర్తు చేశారు. వారి పోరాట స్ఫూర్తితో ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కట్టా నర్సింహ, అనంతుల శంకరయ్య, ఎండీ సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, సరోజ, బూతం అరుణ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 15 : మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన కొండ ఎల్లయ్యకు చెందిన పాడి గేదె ఆదివారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. గేదెను గ్రామ శివారులోని చెరువు వద్ద మేపుతుండగా మోటర్లకు సంబంధించిన విద్యుత్ తీగలు తగలడంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. గేదె విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని పేర్కొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ జాతర ప్రారంభం

● అమ్మవారికి బోనం సమర్పించిన భక్తులు

ముత్యాలమ్మను దర్శనం కోసం క్యూలో ఉన్న భక్తులు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 15 : హుజూర్‌నగర్ పట్టణంలో వైభవంగా నిర్వహించే ముత్యాలమ్మ జాతర ఆదివారం ప్రారంభమైంది. ఊరచెరువు వద్ద ఉన్న పోంచర్ల ముత్యాలమ్మకు మహిళలు భారీ సంఖ్యలో బోనాలతో తరలి వచ్చి తమ మొక్కులను చెల్లించుకున్నారు. మేక, కోళ్ల ను బలి చేశారు. సాయంత్రం సమయంలో రైతులు ట్రాక్టర్ పై ప్రభలను ఏర్పాటు చేసి ఆలయం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు.అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా బందోబస్తు

అమ్మవారికి బోనం సమర్పించేందుకు వెళ్తున్న భక్తులు

మంత్రి ఉత్తమ్ పూజలు

ముత్యాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని భారీ నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. పాడి పంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రిని సన్మానించారు. మహారుద్రాభిషేకం సంబంధించిన పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు రాంగోపి, మంజులా హరిబాబు, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో రూ.70 లక్షలతో వ్యక్తి పరారీ..?

● పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

గరిడేపల్లి, సెప్టెంబర్ 15 : అధిక వడ్డీ ఆశచూపి గ్రామస్తులు, స్నేహితుల వద్ద లక్షల్లో వసూలు చేసి ఓ వ్యక్తి పరారయ్యాడు. ఈ ఘటన గరిడేపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలకేంద్రానికి చెందిన కూరగాయల రాజేశ్ దివ్యా ంగుడు, ఫొటోగ్రాఫర్. అతడి భార్య జ్యోతి సమభావన సంఘం అధ్యక్షురాలు, టైలర్‌గా పని చేస్తూ ఇరుగు పొరుగు వారితో లౌకికంగా వ్యవహరించేవారు. ఈ క్రమంలో కొద్ది రోజులుగా ఇంటి నిర్మాణం కోసం గ్రామస్తుల నుంచి వడ్డీకి రూ.70 లక్షల వరకు అప్పులు చేశాడు. జ్యోతి సమభావన సంఘం అధ్యక్షురాలిగా రెండేండ్లుగా నెలవారీగా వసూలు చేసిన రూ.6 లక్షలు బ్యాంకులో చెల్లించడం లేదని సమాచారం. అయితే 20 రోజులుగా రాజేశ్ ఇంటి తాళం వేసి ఉండడం, డబ్బుకోసం ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయకపోవడంతో న్యాయం చేయాలంటూ బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ప్రధాని సైదులు, కీసర పుల్లయ్య, దశరథ, జానకీ రాములు, పిచ్చమ్మ, సంఘం సభ్యులు ఉన్నారు.

ప్రజా పాలన దినోత్సవం విజయవంతం చేయాలి

తిరుమలగిరి, సెప్టెంబర్ 15 : ఈనెల 17 న పురపాలక కార్యాలయం ఆవరణలో నిర్వహించే ప్రజాపాలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ శాంగటి అనసూయ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 8 గంటలకు జాతీయ పతాకావిష్కరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మందుల సామేల్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి : సీపీఎం

గరిడేపల్లి, సెప్టెంబర్ 15 : గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలనల్లో అభివృద్ధి కుంటు పడి పోతుందని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీపీఎం మండల నాయకులు షేక్ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సర్పంచులు లేక పారిశుధ్యం పడకేసిందని వెంటనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పందిరి వీరారెడ్డి, రేపూరి తిరపయ్య, చిలక గామయ్య, మార్కపూడి వీరాస్వామి,కోట సైదయ్య, నాగలి రాంబాబు, కందుకూరి శ్రీనివాస్, నాగవెల్లి పుల్లమ్మ, చిన్నపంగు వెంకన్న, భీక్మారెడ్డి తదితరులున్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను

యాత్రకు స్వాగతం పలుకుతున్న ఉద్యమ కారులు

కోదాడటౌన్, సెప్టెంబర్ 15 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీను ప్రభుత్వాన్ని కోరా రు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన జనచైతన్య యాత్రలో భాగంగా ఆదివారం సూర్యాపేట నుంచి కోదాడకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద యాత్ర ఉద్యమకారుల సంఘం పేట జిల్లా కన్వీనర్ మజాహర్ యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు ప్రభుత్వం 250 గజాల స్థలం కేటాయించాలని తొలి, దశ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి సంక్షేమబోర్డును ఏర్పాటుచేసి ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ నెల 27న హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం జనచైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, జిల్లా కన్వీనర్ ఎండీ మజాహర్, సభ్యులు బురెల కరుణాకర్, సుంకరి శ్రీను, సయ్యద్, బషీరుద్దీన్, ఎండీ హసన్ అలీ, కొల్లూరి వెంకటేశ్వర్లు, షేక్ ఖాజా మోహినోద్దిన్, సోమగాని వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, షేక్ మీరా, బట్టు నాగయ్య, ఎండీ జహీర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న చిన్న వెంకటరెడ్డి

నేరేడుచర్ల, సెప్టెంబర్ 15 : మండలంలోని దిర్శించర్ల సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, మాజీ జడ్పీటీసీలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామానికి డీఎంఎఫ్‌టీ నిధులు రూ.5 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోదాల వెంకట సైదులు, మార్కెట్ డైరెక్టర్ పడగపాటి సైదిరెడ్డి, నాయకులు శ్రీను, సైదులు, నర్సింహ, వెంకటేశ్వర్లు, వినోద్‌కుమార్, గోపాల్ రెడ్డి, వంశీ ఉన్నారు.

సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే..

● సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సైదులు

బత్తిని వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మోతె, సెప్టెంబర్ 15 : తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా రాఘవాపురం ఎక్స్‌రోడ్డులో సాయుధ పోరాట అమరవీరుడు బత్తిని వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బీజేపీ సాయుధ పోరాటం హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ గుంటగాని ఏసు నాగం మల్లయ్య, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, బానోతు లచ్చిరాం, దోసపాటి శ్రీను పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చివ్వెంల గురుకుల విద్యార్థి

విశాల్

చివ్వెంల, సెప్టెంబర్ 15 : రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చివ్వెంల గురుకుల విద్యార్థి ఎంపికైనట్లు సాంఘిక సంక్షేమ గురుకుల (బాలుర) పాఠశాల ప్రిన్సిపాల్ జీవీ విద్యాసాగర్ ఆదివారం తెలిపారు. 13న జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-14 విభాగంలో నిర్వహించిన పోటీల్లో విశాల్ (10 వ తరగతి) 60 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం,లాంగ్ జంప్,హైజంప్ లో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. 19 న హైదరాబాద్ లో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనియర్సిటీ లో జరగనున్న రాష్ట్ర సౌత్ జోన్ స్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. విశాల్‌ను పీడీ, పీఈటీ, ఉపాధ్యాయులు అభినందించారు.

మంత్రి ఉత్తమ్ కమిటీని ఉపసంహరించుకోవాలి

● ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

మాట్లాడుతున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 15 : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలు కోసం ప్రభుత్వం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీని వెంటనే ఉపసంహరించుకోవాలని వర్గీకరణ అమలు కోసం మంత్రుల కమిటీని ఏర్పా టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు యర్రమళ్ల రాములు డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటీ వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. కమిటీలో ఏ ఒక్క మాల మంత్రి లేకుండా కమిటీని ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ఏకంగా మంత్రుల కమిటీలోనే మాలలకు అన్యాయం జరిగితే ఈ కమిటీ మాల సమాజానికి ఏం న్యాయం చేస్తుందన్నారు. ఈ మంత్రుల కమిటీని రద్దు చేసి సిట్టింగ్ న్యాయమూర్తి నేతృత్వంలో కమీషన్ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్సీల జనాభా లెక్కలు సేకరించాలని రేవంత్‌రెడ్డి మొండిగా నిర్ణయాలు తీసుకుంటే గతంలో చంద్రబాబుకు పట్టిన గతి తెలంగాణ కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. సమావేశంలో కట్ట సైదులు, కట్ల మురలి, జంగం కరుణాకర్, నామ నాగయ్య, కృష్ణ, పిట్టల భాగ్యమ్మ, సామ్రాట్, జిమ్మి ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

సూర్యాపేట (ఆత్మకూర్.ఎస్),సెప్టెంబర్ 15 : మండలంలోని పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన తప్పీ ప్రవీణ్‌కుమార్ ఇటీవల అమెరికాలో స్విమ్మింగ్ పూల్‌లో మరణించారుజ ఆయన కుటుంబానికి సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థులు అన్నమయ్య కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతుల మీదుగా రూ. లక్ష ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ స్నేహితుడు కలెక్టర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ మంచి స్నేహితున్ని కోల్పోవడం బాధగా ఉందన్నారు. కార్యక్రమంలో సిద్ధార్థ కళాశాల మాజీ డైరెక్టర్ ఫిజిక్స్ లెక్చరర్ మంచు శ్రీనివాస్, సీఐ వీరభద్రం, నాగేశ్వర్‌రావు, ఆకుల సుమన్, గునగంటి నగేశ్, సంజీవరెడ్డి, యాకయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, కిశోర్, బొమ్మగాని రాకేశ్, గద్దల చంద్రశేఖర్, మొండికత్తి నవీన్, సుధీర్, కార్తీక్, నాగరాజు, భాస్కర్, రవీందర్‌రెడ్డి, శ్రావణ్, యాదగిరి పాల్గొన్నారు.

గోకులంలో రాధాగోపాలం లఘుచిత్రం పోస్టర్ ఆవిష్కరణ

లఘుచిత్రం పోస్టర్ ఆవిష్కరిస్తున్న కంబాల శ్రీనివాస్‌నాయుడు

కోదాడటౌన్, సెప్టెంబర్ 15 : ప్రముఖ లఘుచిత్ర దర్శక నిర్మాత తిరుపతి ఏర్పుల దర్శకత్వంలో నిర్మిస్తున్న గోకులంలో రాధాగోపాలం లఘు చిత్రం పోస్టర్‌ను కోదాడ టీటీడీ కల్యాణ మండపంలో కళాకారులు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్‌నాయుడు సభ్యులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. బొడ్డుపల్లి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత బీసీహెచ్ వెంకటేశ్వర సారథ్యంలో తెరకెక్కనున్న ఈచిత్రంలో కందరబోయిన వేలాద్రి, చెన్న లక్ష్మీ జంటగా నటించనున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ భార్యాభర్తల అనుబంధంతో లఘుచిత్రం చిత్రీకరణ పూర్తిచేసుకొని ముందుకు వచ్చే నెల 7న విడుదల చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెర సాంస్కృతిక కళా వేదిక అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేశ్, జగిని ప్రసాద్, పబ్బా గీత, ఓరుగంటి రమా, యాద రాణి, గరిణె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'సమాజంలో ఇంజినీర్ల పాత్ర కీలకం'

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 15 : సమాజంలో ఇంజినీర్ల పాత్ర ముఖ్యమైందని లయన్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా స్థానిక ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం ఇంజినీర్ మామిళ్లపల్లి ఉషా అచ్యుత్‌కుమార్‌తో పాటు పలువురు ఇంజినీర్లను సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కొండపల్లి లక్ష్మారెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ జలీల్, కో-ఆర్డినేటర్ ఉప్పల రాజేంద్రప్రసాద్, పటేల్ నర్సింహారెడ్డి, ఆర్‌సీ జి.వెంకటేశ్వర్‌రావు, జడ్‌సి రవిందర్‌రెడ్డి, మల్లు వెంకటరెడ్డి, కె.చంద్రశేఖర్, జి.లక్ష్మయ్య, కె.లింగయ్య, నాగేశ్వర్‌రావు, శ్రీరాములు, నర్సయ్యాదవ్‌తో పాటు కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

విఘ్నేశ్వరుడికి విశేష పూజలు

● పలు మండపాల వద్ద అన్నదానం

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 15 : గణేశ్ నవరాత్రోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద భక్తులు ఆదివారం పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. సూర్యాపేట గణేశ్ చౌరస్తాలో మహిళలు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. 16వ వార్డు తిరుమలనగర్‌లో బండి పాపిరెడ్డి 44వ వార్డులో చల్లా లక్ష్మికాంత్, లక్ష్మి ప్రసాద్, 10వ వార్డు కుప్పి రెడ్డిగూడెంలో పందిరి మల్లేశ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. 45వ వార్డులో కౌన్సిలర్ గండూరి పావనీకృపాకర్ ఆధ్వర్యంలో హోమాలు, ప్రత్యేక అభిషేకాలు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాల్లో పెద్దిరెడ్డి రాజా, పాను గోటి పాపారావు, ఇండ్ల ధనమూర్తి, నర్సింహారెడ్డి, రవిచందర్‌రెడ్డి, డాక్టర్ రామ్మూర్తియాదవ్, గాయత్రి, రాచర్ల కమలాకర్, ముప్పారపు నాగేశ్వర్‌రావు, వాంకుడోతు వెంకన్న, శీలం శ్రీనివాస్, పైడిమర్రి విజయ్, ఊల్లి రామాచారి, ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు నవీన్, పవన్, వెంకన్న, హుస్సేన్, శ్రీను, కోటి వినయ్, కట్ట కృష్ణయ్య, ఆదిమల్ల కృష్ణ, కనుకు వెంకన్న, రాముయాదవ్, సోమిరెడ్డి, నాగయ్య, అజయ్, శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

● సూర్యాపేట 46వ వార్డులో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఆంగోతు బావుసింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం వద్ద డీఎస్పీ డీఎస్పీ రవిప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించి మాట్లాడారు. ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మద్దూరి సుధాకర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

● తుంగతుర్తి : మండల కేంద్రం, మండలంలోని వెలుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని శారదా నగర్‌లోవినాయకుడి విగ్రహం వద్ద అన్నదానం నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

● 51 రకాల ప్రసాదాలతో నైవేద్యం

నేరేడుచర్ల : నేరేడుచర్ల ఎస్ఆర్‌కే అపార్ట్‌మెంట్‌లో గణనాథుడికి 51 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం గణేశ్ వద్ద పూజలందుకున్న లడ్డూ వేలం నిర్వహించగా రాంశెట్టి రాంబాబు రూ. 72వేలు పాట పాడి దక్కించుకున్నారు. అనంతరం పూలమాలతో మేళతాళాల నడుమ పటాకులు కాల్చుతూ నృత్యాల నడుమ పట్టణ పురవీధుల్లో వినాయక శోభయాత్రను నిర్వహించా రు. అనంతరం కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో అంజయ్య, శ్రీనివాస రావు, లక్ష్మణ్, విజ